S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 220 ఎడిటర్ : విక్రం కుమార్ శనివారం 19 ఏప్రిల్ 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5

## ప్రజలు భారీగా తరలి వస్తారు..

• రజతోత్సవ సభపై కేసీఆర్

**సమయం న్యూస్, హైదరాబాద్:** వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరగనున్న భారాస రజతోత్సవ సభ కోసం రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని, లక్షల మంది తరలి రావడం ఖాయమని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. సభకు వచ్చే వారికి ఎక్కడా ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం

తరువాయి 2లో








## హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్

• ఎన్‌టీటీ డేటా, నెయిసా సంయుక్తంగా రూ.10,500 కోట్ల పెట్టుబడులు
• రూ.562 కోట్లతో రుద్రారంలో 'తోషిబా' కొత్త ఫ్యాక్టరీ
• ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వంతో ఒప్పందాలు
• తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి
• జపాన్ పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం

2లో

## జేఈఈ మెయిన్‌లో మనోళ్లే నం.1

• అజయ్‌రెడ్డి, బనిబ్రతలకు ప్రథమ ర్యాంకు
• 24 మందికి 100 పర్సంటైల్
• అందులో తెలంగాణ నుంచి ముగ్గురు.. ఏపీ నుంచి ఒకరు
• అర్ధరాత్రి ర్యాంకులను వెల్లడించిన ఎన్‌టీఏ



2లో

## గంట కురిసింది.. నగరం జడిసింది

• హైదరాబాద్‌లో ఈదురు గాలులు.. వాన బీభత్సం
• కూలిన చెట్లు.. స్తంభించిన జనజీవనం
• పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం
• మెదక్, సిద్దిపేట జిల్లాల్లో పంటలకు నష్టం
• నర్సాపూర్‌లో వరి పైరు దెబ్బతిని రైతుకు గుండెపోటు

**సమయం న్యూస్, హైదరాబాద్ :** ఈదురు గాలులు, భారీ వర్షంతో హైదరాబాద్ జనజీవనం స్తంభించింది. శుక్రవారం పగలంతా భానుడి భగభగలతో బెంబేలెత్తిన భాగ్యనగరంపై సాయంత్రం వరుణుడు విజృంభించాడు. 6 గంటలకు మొదలైన వాన.. దాదాపు గంటపాటు కుండపోతగా కురిసింది. బలమైన ఈదురుగాలులకు నగరవ్యాప్తంగా సుమారు 60 చెట్లు కూలడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర

తరువాయి 2లో





## 'ఈవ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్' ఈ నెల స్వచ్ఛాంధ్ర థీమ్

• అగ్రరాజ్యం ఉగ్రరూపం

**సమయం న్యూస్, అమరావతి:** 'ఈవ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైక్లింగ్ చేయడం' అనే థీమ్‌ను ఈ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎంచుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎక్కడికక్కడ ఈవేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. 'రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్' ఈవ్యర్థ సేకరణ కేంద్రాల నినాదం కావాలని శుక్రవారం ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. 'చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యమవుతుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు, రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఎన్జీవోలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత పాల్గొనాలి. స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి'' అని చంద్రబాబు సూచించారు.

## గ్రామానికో రెవెన్యూ ఖాతా..

**సెక్షన్ 13(12) ద్వారా వీలు కల్పించిన భూ భారతి**

• నీటి వనరులు, ప్రభుత్వ.. పట్టా భూముల వివరాల నమోదు
• ఏటా డిసెంబరు 31న అచ్చు వేసి పదిలపరిచేలా నిబంధన

**సమయం న్యూస్, హైదరాబాద్**రా: హైదరాబాద్: ప్రతి రైతుకు ఒక భూమి ఖాతా ఉన్నట్లే.. ఇకపై ప్రతి గ్రామానికో రెవెన్యూ ఖాతా(విలేజ్ ఎకౌంట్) నిర్వహించేలా ప్రభుత్వం కొత్త చట్టం భూ భారతిలో నిబంధన తీసుకొచ్చింది. ధరణికి ముందు 32 కాలమ్‌లతో పహాణీ నిర్వహణ ఉండేది. ఆర్వోఆర్ 2020తో అది రద్దయ్యింది. ఒకే కాలమ్‌తో పహాణీ ఏర్పాటు చేశారు. చేతిరాతతో రాసే దస్త్రాలకు బదులు అన్నీ ఆన్‌లైన్ చేసేశారు. ముద్రణ ప్రతులు అందుబాటులో లేవు. తాజాగా ప్రతి గ్రామానికి ఒక ఖాతా ఉండేలా ఆర్వోఆర్2025 చట్టం వీలు కల్పిస్తోంది. దీని వల్ల

తరువాయి 2లో




## కబ్జాలు, భూ దందాలు సహించం

* ఇందులో కూటమి నేతలున్నా ఉపేక్షించం
* జిల్లాలకు వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తా
* ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



2లో




## 1,000 మంది విదేశీ విద్యార్థుల వీసాల రద్దు

• ట్రాఫిక్ ఉల్లంఘన ఘటనల్లోనే ఎక్కువవుతున్న కాలేజీలు
• న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న కొందరు బాధితులు
• చదువు పూర్తికాకుండానే స్వదేశాల బాటలో మరికొందరు

2లో

## అదాన్ డిస్టిలరీస్ వెనక మిథున్‌రెడ్డి...!

• రాజ్ కసిరెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డితో కలిసి నా దగ్గరకొచ్చారు
• వారి అభ్యర్థనతో అరబిందో నుంచి రూ.100 కోట్లు అప్పు ఇప్పించా
• మద్యం విధానంపై తొలి రెండు భేటీలు మా ఇంట్లోనే

2లో



సమయం
www.samayamdaily.net



# 1,000 మంది విదేశీ విద్యార్థుల వీసాల రద్దు

వాషింగ్టన్: అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్... విదేశీ విద్యార్థులపైనా ఉక్కుపాదం మోపుతున్నారు. గడిచిన కొన్ని వారాల్లోనే 1000 మందికిపైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హోదాలను రద్దు చేసినట్లు సమాచారం. దీంతో ట్రంప్ యంత్రాంగం తీరుపై అనేక మంది విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. వీసా రద్దు చేసే క్రమంలో ఫెడరల్ ప్రభుత్వం సరైన రీతిలో వ్యవహరించడం లేదని వాదిస్తున్నారు.

**డిపోర్టేషన్ ముప్పు!**

వీసాలను రద్దు చేస్తూ ఫెడరల్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో వందలాది విదేశీ విద్యార్థులకు నిర్బంధం, డిపోర్టేషన్ ముప్పు పొంచి ఉంది. హార్వర్డ్, స్టాన్ఫర్డ్, యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్, ఒహాయో స్టేట్ యూనివర్సిటీ సహా కొన్ని చిన్న కాలేజీల విద్యార్థులు ఈ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు. మొత్తంగా మార్చి చివరి వారం నుంచి ఇప్పటివరకు 160 కాలేజీల నుంచి సేకరించిన వివరాల ప్రకారం.. కనీసం 1024 మంది విద్యార్థుల వీసాలు రద్దు అయినట్లు అసోసియేటెడ్ ప్రెస్ అంచనా వేసింది. ఇదే సమయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చర్యలకు వ్యతిరేకంగా కోర్టుల్లో దావాలు వేస్తున్న విద్యార్థులు.. తమ వీసా రద్దు చేయడానికి ప్రభుత్వం వద్ద ఎటువంటి సమర్థనీయ అంశాలు లేవని వాదిస్తున్నారు.

**అరెస్టు, నిర్బంధం ప్రమాదం**

విద్యార్థి వీసా రద్దైతే.. ఇమ్మిగ్రేషన్ అధికారులు నిర్బంధించే ప్రమాదం ఉంది. అందుకే అరెస్టుకు భయపడిన కొందరు విద్యార్థులు చదువులు పూర్తి చేయకుండానే దేశం విడిచి వెళ్తున్నట్లు సమాచారం. ఇలా వీసా రద్దు, అరెస్టు చేయడం వంటి చర్యలు.. విదేశీ విద్యార్థులను అమెరికా చదువుల పట్ల నిరుత్సాహానికి గురిచేస్తాయని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏయే అంశాల ఆధారంగా వీటిని రద్దు చేస్తున్నారనే దానిపై క్లారిటీ లేకపోవడం విద్యార్థుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని చెబుతున్నారు.

**సంప్రదింపుల్లో కాలేజీలు**

మరోవైపు, విద్యార్థుల్లో భరోసా కల్పించేందుకు ప్రయత్నిస్తున్న కొన్ని కాలేజీలు.. వీసాల రద్దుకు సంబంధించి ఫెడరల్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొంటున్నాయి. మరికొన్ని విద్యాసంస్థలు మాత్రం విద్యార్థులకు ప్రయాణాల్లో జాగ్రత్తలపై సూచనలు చేస్తున్నాయి. పాస్‌పోర్టులు, ఇమ్మిగ్రేషన్ దస్త్రాలను తమవెంట ఉంచుకోవాలని చెబుతున్నాయి.

**ఎందుకు రద్దు చేస్తున్నారు?**

వీసా రద్దుకు అనేక కారణాలు చూపెడుతున్నప్పటికీ.. చిన్నచిన్న ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన ఘటనలే ఎక్కువగా ఉన్నాయని గుర్తించినట్లు కాలేజీలు పేర్కొంటున్నాయి. మరికొన్ని కేసుల్లో మాత్రం విద్యార్థులను ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారనే విషయంపై స్పష్టత లేదు.

## జేఈఈ మెయిన్‌లో మనోళ్లే నం.1

హైదరాబాద్: జేఈఈ మెయిన్‌లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు జాతీయస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. బనిబ్రత మాజీ, వంగల అజయ్‌రెడ్డి 300కి 300 మార్కులు పొందటంతో ఇద్దరికీ ఒకే ర్యాంకు కేటాయించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన మరో ఇద్దరికి కూడా ఒకటో ర్యాంకు దక్కే అవకాశం ఉందని సమాచారం. ఈసారి వయసు కొలమానం తొలగించడంతో సమానమైన మార్కులు వచ్చిన వారికి ఒకటే ర్యాంకు కేటాయించారు. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) శుక్రవారం అర్ధరాత్రి ఫలితాలను వెల్లడించింది. మధ్యాహ్నం సవరించిన తుది కీని విడుదల చేసిన ఎన్‌టీఏ 19వ తేదీ నాటికి ర్యాంకులు విడుదల చేస్తామని ప్రకటించింది. చిత్రంగా 18వ తేదీ అర్ధరాత్రే వెల్లడించింది. ఈడబ్ల్యూఎస్ విభాగంలో కూడా అజయ్‌రెడ్డి ప్రథమ ర్యాంకు దక్కించుకున్నారు. అజయ్‌రెడ్డి సొంతూరు ఏపీలోని నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలంలోని తాటిపాడు. 9వ తరగతి నుంచి హైదరాబాద్‌లోనే చదువుతున్నారు. ఈసారి జనరల్ విభాగంలో కటాఫ్ ర్యాంకు 93.102 పర్సంటైల్‌గా నిర్ణయించారు. గత ఏడాది అది 93.236గా ఉంది.

**మొత్తం 14.75 లక్షల మంది పరీక్షలు రాశారు.**

జనరల్ విభాగంలో 93.102, ఈడబ్ల్యూఎస్ 80.383, ఓబీసీ79.431, ఎస్సీ 61.15, ఎస్టీ47.90 పర్సంటైల్ స్కోర్‌ను కటాఫ్‌గా నిర్ణయించారు. ఈ స్కోర్‌కు సమానం, అంతకంటే ఎక్కువ స్కోర్ పొందిన వారు మాత్రమే మే 18వ తేదీన నిర్వహించనున్న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హత సాధిస్తారు. రెండు విడతల్లో కలిపి మొత్తం 24 మంది 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. తెలంగాణ నుంచి బనిబ్రత మాజీ, హర్ష్ ఎ.గుప్తా, అజయ్‌రెడ్డి ఉండగా...ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ ఉన్నారు.

## కబ్జాలు, భూ దందాలు సహించం

(మొదటిపేజీ తరువాయి)

అమరావతి: భూ దందాలు చేసినా, తప్పుడు దస్తావేజులు సృష్టించినా, కబ్జాలకు పాల్పడ్డా సహించేది లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఈ విషయాన్ని భూ నేరాలకు పాల్పడేవారికి కఠినంగా తెలియజేయబోతున్నామని తెలిపారు. కష్టపడి సంపాదించుకున్న చిన్నపాటి జాగాలు, వారసత్వంగా వచ్చిన భూముల్ని కాపాడుకోవడం కోసం సామాన్యులు పడుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, ప్రజల ఆస్తులకు కూటమి పాలనలో భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భూకబ్జాలు, ఆక్రమణలపై తన కార్యాలయానికి వచ్చిన అర్జీలపై శుక్రవారం ఆయన అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'కూటమి ప్రభుత్వం ప్రజలకు, వారి ఆస్తులకు రక్షణ ఇస్తుంది. గత పాలకులు ప్రజల ఆస్తులను వివాదాల్లోకి నెట్టి.. కబ్జాలు చేసేలా చట్టాలే చేశారు. వారి మద్దతుతో కొందరు దందాలు సాగించారు. ఆ తరహా అక్రమాలు చేసేవారిపై కూటమి ప్రభుత్వం కఠినంగా ఉంటుంది. ప్రజల నుంచి ఇప్పటికీ అలాంటి ఫిర్యాదులు వస్తున్నాయి' అని తెలిపారు. 'నేనే స్వయంగా జిల్లా కేంద్రాలకు వెళ్లి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల సమక్షంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తా. వారి బాధలు తెలుసుకొని, భరోసా ఇస్తా. తొలుత కాకినాడ, విశాఖపట్నం వెళ్తా. ఆయా ప్రాంతాల్లో బాధితులతో మాట్లాడతా. వారి ఫిర్యాదులను పరిశీలిస్తా. బాధితులు కూటమి నేతల మూలంగా ఇబ్బందిపడ్డా.. ఉపేక్షించబోం. కారకులపై చర్యలు తీసుకొంటాం' అని హెచ్చరించారు. 'కూటమి ప్రభుత్వ పాలన పారదర్శకంగా, నిష్పాక్షికంగా సాగుతుంది. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులతో చర్చిస్తా. నా కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రక్రియ చేపట్టాలి' అని సూచించారు.

## వాన్స్ ఇటలీ పర్యటన.. మెలోనీతో చర్చలు

రోమ్: సుంకాలపై అమెరికాఇటలీ మధ్య జరుగుతున్న చర్చలకు రోమ్ వేదికైంది. శుక్రవారం రోమ్ చేరుకున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీతో భేటీ అయ్యారు. గురువారమే వీరిద్దరు ఒవల్ ఆఫీసులో సమావేశమయ్యారు. ఆ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మెలోనీపై ప్రశంసల వర్షం కురిపించారు. వలసలపై ఆమె తీసుకున్న కఠిన నిర్ణయాలను అభినందించారు.

# అదాన్ డిస్టిలరీస్ వెనక మిథున్‌రెడ్డి!

- * ఏపీఎస్‌బీసీఎల్ అధికారులతోపాటు మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి పాల్గొన్నారు
- * ముడుపుల సంగతి మాత్రం తెలీదు
- * రాజ్ కసిరెడ్డిది క్రిమినల్ బ్రెయిన్
- * అతని నెట్‌వర్క్‌లో అవినాష్‌రెడ్డి, చాణక్యరాజ్‌లు కీలకం
- * మద్యం కుంభకోణంపై సిట్ విచారణలో విజయసాయిరెడ్డి వెల్లడి

అమరావతి: జగన్ హయాంలో జరిగిన వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో.. భారీగా అనుచిత లబ్ధి పొందిన కంపెనీల్లో ఒకటైన అదాన్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వెనక రాజ్ కసిరెడ్డితో పాటు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఉన్నారని వైకాపా మాజీ నేత వి.విజయసాయిరెడ్డి బయటపెట్టారు. వ్యాపారం చేసుకుంటాం, మీ అరబిందో కంపెనీ నుంచి రూ.100 కోట్లు అప్పు ఇప్పించండి అని మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి (ఎస్పీవై డిస్టిలరీస్ యజమాని) ముగ్గురూ వచ్చి తనను అడిగారన్నారు. అరబిందో శరత్‌చంద్రారెడ్డికి సిఫారసు చేసి.. అదాన్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.60 కోట్లు, డీకార్ట్‌కు రూ.40 కోట్లు రుణం ఇప్పించానని వెల్లడించారు. 2019లో వైకాపా ప్రభుత్వం ఏర్పాటయ్యాక.. నూతన మద్యం విధానానికి సంబంధించిన తొలి రెండు సమావేశాలు హైదరాబాద్, తాడేపల్లిలోని తన నివాసాల్లోనే జరిగాయని అంగీకరించారు.

మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా శుక్రవారం ఆయన సిట్ విచారణకు హాజరయ్యారు. విజయవాడ సిట్ కార్యాలయంలోకి మధ్యాహ్నం 2 గంటలకు వెళ్లిన ఆయన సాయంత్రం 5 గంటలకు బయటకొచ్చారు. దాదాపు 3 గంటలపాటు దర్యాప్తు అధికారులు 20కి పైగా ప్రశ్నలు సంధించారు. అయితే చాలా ప్రశ్నలకు ఆయన తప్పించుకునే రీతిలో సమాధానాలిచ్చినట్లు తెలిసింది. ఈ కుంభకోణం వెనకున్న సూత్రధారులు, పాత్రధారుల వివరాలపై ప్రశ్నించగా పొడిపొడిగా జవాబులు చెప్పారు. మద్యం వ్యవహారంతో తనకెలాంటి సంబంధమూ లేదని.. ఏదైనా సరే రాజ్ కసిరెడ్డిని అడగాలంటూ దాటవేత ధోరణి ప్రదర్శించారు. విజయసాయిరెడ్డి సమాధానాల పట్ల సిట్ అసంతృప్తిగా ఉంది. మరోసారి నోటీసులిచ్చి ఆయన్ను విచారణకు పిలవనున్నట్లు సిట్ అధికారులు చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడారు.

సిట్: వైకాపా హయాంలో నూతన మద్యం విధానానికి సంబంధించి 2019 చివర్లో హైదరాబాద్ జర్నలిస్ట్ కాలనీలో మీ నివాసంలో తొలి సమావేశం, తాడేపల్లిలోని మీ విల్లాలో రెండో భేటీ జరిగాయా? వాటిలో ఎవరెవరు పాల్గొన్నారు? ఏయే అంశాలపై చర్చించారు?

విజయసాయిరెడ్డి: ఈ రెండు సమావేశాలు నా నివాసంలోనే జరిగాయి. ఏపీఎస్‌బీసీఎల్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డి, ఎక్సైజ్ శాఖ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎంపీ మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి (కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి), సజ్జల శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. నేనూ పాల్గొన్నా.

తాడేపల్లిలోని విల్లాలో జరిగిన రెండో సమావేశానికి నాటి సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి హాజరయ్యారా?

నాకు గుర్తున్నంత వరకూ వారిద్దరూ ఈ సమావేశానికి రాలేదు.

మద్యం విధానం ద్వారా ఎంత మేర, ఎలా ముడుపులు (కిక్ బ్యాక్స్) వసూలు



చేయొచ్చనేదానిపై ఈ సమావేశాల్లో మీరే వివరించారంటూ సత్యప్రసాద్, వాసుదేవరెడ్డి చెప్పారు. వాటి సంగతేంటి? ఎవరి ద్వారా ఎలా వెళ్లాయి?

మా ఇంట్లో జరిగిన రెండు సమావేశాల్లోనూ కేవలం మద్యం విధానం గురించి మాత్రమే చర్చించాం. ముడుపులు (కిక్ బ్యాక్స్) గురించి నాకు తెలీదు. ఆ విషయమే చర్చకు రాలేదు.

రాజ్ కసిరెడ్డి ఆధ్వర్యంలో ముడుపులు వసూలు చేశారు కదా! ఆ మొత్తం ఎవరికి, ఎలా చేరింది?

ముడుపుల విషయమే నాకు తెలియదు. ముడుపులు తీసుకున్నారో లేదో తెలియనప్పుడు దానికెలా సమాధానం చెబుతాను.

ఎవరి సిఫార్సుతో అరబిందో సంస్థ నుంచి అదాన్ డిస్టిలరీస్, డీకార్ట్ కంపెనీకి రూ.100 కోట్లు రుణం ఇప్పించారు? నాటి ప్రభుత్వ పెద్దలా? రాజకీయ నాయకులా? అధికారులా?

'మేం వ్యాపారం చేసుకుంటాం. మీ అరబిందో కంపెనీ నుంచి రూ.100 కోట్లు అప్పు ఇప్పించండి' అంటూ ఎంపీ మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి ముగ్గురు కలిసొచ్చి నన్ను అడిగారు. అరబిందో శరత్‌చంద్రారెడ్డికి సిఫార్సు చేసి.. 12 శాతం వడ్డీకి అదాన్‌కు రూ.60 కోట్లు, డీకార్ట్‌కు రూ.40 కోట్లు రుణం ఇప్పించాను. వారికి అప్పు ఇప్పించాలని నాకు ఎవరు చెప్పలేదు.

ఆ రుణం వడ్డీతో తిరిగి చెల్లించారా?

12 శాతం వడ్డీతో రూ.60 కోట్లు వెనక్కి ఇచ్చేశారు. రూ.40 కోట్ల రుణానికి సంబంధించి అసలు చెల్లించారు. వడ్డీ ఇంకా ఇవ్వలేదు. దానిపై వివాదముంది.

అదాన్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఎవరు, ఎందుకు ఏర్పాటు చేశారు?

అదాన్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ రాజ్ కసిరెడ్డిది. దాని ఏర్పాటుకు రుణం మాత్రమే నేను ఇప్పించా. అతని కంపెనీలు ఆ సొమ్మును ఎలా వినియోగించుకున్నాయో, తీసుకున్న అప్పు ఎలా తిరిగి చెల్లించాయో నాకు తెలియదు. అది రాజ్ కసిరెడ్డి మాత్రమే చెప్పగలరు.

ఒడిశాలో మద్యం కొని ఆంధ్రప్రదేశ్‌కు తరలించేవారా? అది తమిళనాడులో తయారు చేసినట్లుగా రికార్డులో చూపించారా? సుంకం చెల్లించని మద్యం విక్రయాలు జరిపారా?

వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2019 అక్టోబరు, నవంబరు, డిసెంబరు 3 నెలలు మాత్రమే.. మద్యం విధానం వ్యవహారంలో నేనున్నా. ఆ తర్వాత అందులో నా జోక్యం లేదు.

రాజ్ కసిరెడ్డి పీవీ స్పిరిట్‌తో పాటు మరో రెండో కంపెనీలను సబ్‌లీజుకు తీసుకుని.. వాటిలో ఉత్పత్తి చేసిన మద్యాన్ని బెల్ట్‌షాపుల ద్వారా విక్రయించారా? సుంకం చెల్లించని మద్యాన్ని ఇలా అమ్మారా?

ఈ ప్రశ్నకు రాజ్ కసిరెడ్డే బదులివ్వాలి. నాకేమీ తెలియదు.

రాజ్ కసిరెడ్డి రూపొందించిన హవాలా నెట్‌వర్క్‌లో ఎవరెవరు కీలకం?

రాజ్ కసిరెడ్డి, ఆయన తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, అనుచరులు చాణక్యరాజ్ అలియాస్ ప్రకాశ్, కిరణ్, సుమిత్, సైఫ్ అనే వ్యక్తులతో పాటు పలువురు ఈ నెట్‌వర్క్‌లో ఉన్నారు. వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్‌లు ఇచ్చిన వాంగ్మూలాలను బట్టి మీరు నన్ను ప్రశ్నిస్తున్నారు. వారి చెప్పింది నిజమైతే.. నేను చెప్పేదీ నిజమే.

## గంట కురిసింది.. నగరం జడిసింది

(మొదటిపేజీ తరువాయి)



అంతరాయం ఏర్పడింది. బండ్లగూడ, కంచన్‌బాగ్‌లలో 8 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రెడ్‌హిల్స్ ప్రధాన రహదారిలో ట్రాన్స్‌ఫార్మర్‌పై చెట్టు కొమ్మలు విరిగిపడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాదాపు 200 కాలనీల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విరిగిన చెట్లను ట్రాఫిక్ పోలీసులు, హైడ్రాలోని డీఆర్‌ఎఫ్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగించారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, సిద్దిపేట జిల్లాల్లోనూ జోరువాన కురిసింది. మామిడి, వరి సాగు రైతులకు పెద్దఎత్తున నష్టం వాటిల్లింది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఆలింపూర్‌లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలో పిడుగుపడటంతో 12 మందికి గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా.. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ శివారులో నర్సింహులు అనే రైతు 14 ఎకరాలను కౌలుకు తీసుకొని వరి సాగు చేయగా వడగళ్ల వానతో తీవ్రంగా దెబ్బతింది. మనస్తాపానికి గురైన ఆయనకు గుండెపోటు రావడంతో మొదట నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి, తరువాత హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చేగుంట మండలంలో 44వ జాతీయ రహదారి పక్కన ఆరబెట్టిన ధాన్యం పెద్దఎత్తున మురుగుకాలువలోకి కొట్టుకుపోయింది.

**నేడు.. రేపు ఓ మోస్తరు వర్షా లు**

శని, ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. మధ్య మహారాష్ట్ర నుంచి కర్ణాటక, రాయలసీమల మీదుగా ఒక ద్రోణి కొనసాగుతున్నట్లు వెల్లడించింది.

## ప్రజలు భారీగా తరలి వస్తారు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఎర్రవెల్లిలోని తన నివాసంలో నేతలతో సభ ఏర్పాట్లపై సమీక్షించారు. మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించి సూచనలిచ్చారు. ఈ సందర్భంగా సభా వేదికను నిర్ణయించారు. నేలపై ఎనిమిది అడుగుల ఎత్తులో ఉత్తర ముఖంగా వేదిక ఉంటుంది. 78 అడుగుల వెడల్పు, 120 అడుగుల పొడవుతో వేదికను తీర్చిదిద్దనున్నారు. వేదికపై సుమారు 400 మందికిపైగా నేతలు ఆసీనులయ్యేలా సిద్ధం చేయనున్నారు. సభాస్థలి 159 ఎకరాల్లో ఉండాలని నిర్ణయించారు. ''బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు, కార్యకర్తలు తరలివస్తారు. వారి రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడొద్దు. ముఖ్యంగా ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలి. వాహనాలు సులువుగా ప్రధాన రహదారి మీదికి చేరుకునేలా... రహదారి మీద నుంచి కిందకు దిగేలా.. ప్రత్యేక ర్యాంప్‌లను నిర్మించాలి. సభ పూర్తికాగానే గంట సమయం లోపే ట్రాఫిక్ క్లియర్ అయ్యేలా ఏర్పాట్లు ఉండాలి. ఎండాకాలం కావడంతో ప్రజలు దాహార్తితో ఉంటారు. వారికి మంచినీళ్లు, మజ్జిగ తగినంతగా అందించాలి. 10 లక్షల అర లీటరు నీళ్ల బాటిళ్లు, 10 లక్షలకు పైగా మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేయాలి. బహిరంగ సభకు వచ్చే మార్గంలో సుమారు 3,000 ప్రాంతాల్లో మజ్జిగ, మంచినీళ్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలి. ఎవరికైనా అనుకోని అనారోగ్య సమస్య ఏర్పడితే... వైద్య సేవలు అందించడానికి వీలుగా కనీసం 12చోట్ల ప్రథమ చికిత్స కేంద్రాలను అందుబాటులో ఉంచాలి'' అని కేసీఆర్ సూచించారు. మహిళలకు పార్టీలో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని, మహిళ నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా రజతోత్సవ సభ తర్వాత కార్యక్రమాలు చేపడతామని కేసీఆర్ వెల్లడించారు. సమావేశంలో ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఒడితెల సతీశ్‌కుమార్, చంద్రావతి, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, మహిళా నేతలు పాల్గొన్నారు.

## గ్రామానికో రెవెన్యూ ఖాతా

(మొదటిపేజీ తరువాయి)

గ్రామంలోని అన్ని రకాల భూముల వివరాలు ఒకేచోట పదిలం కానున్నాయి. గ్రామ ఖాతాను నిర్వహించేందుకు వచ్చే నెలలో గ్రామ పరిపాలన అధికారుల(జీపీవో)ను ప్రభుత్వం నియమించనుంది. 2014కు పూర్వం గ్రామాల్లో రెవెన్యూశాఖ ఏటా జమాబందీ నిర్వహించేది. రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల శాఖల సిబ్బంది ఏడాదికోమారు గ్రామంలోని వ్యవసాయ భూముల వివరాలను, ఆ ఏడాది చోటు చేసుకున్న అన్ని రకాల మార్పులు, చేర్పులను ఇందులో నమోదు చేసేవారు. వీఆర్వో, వీఆర్‌ఏలు నమోదు చేసిన మార్పులను పహాణీల్లోని సమాచారంతో పోల్చి తహసీల్దారు కార్యాలయానికి నివేదించేవారు. ఆ సమాచారాన్ని రెవెన్యూ మాతృ రికార్డు 1బిలో నమోదు చేసేవారు. 2014 తరువాత జమాబందీ, పహాణీ నమోదు తదితర ప్రక్రియలు నిలిచిపోయాయి.

**ఆన్‌లైన్‌లోనూ.. దస్త్రాల్లోనూ**

కొత్త చట్టంలోని సెక్షన్ 13(12) ద్వారా గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణకు వీలు కల్పించింది. దీని ప్రకారం గ్రామ పహాణీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్, మార్పుల రిజిస్టర్, నీటి వనరుల రిజిస్టర్‌లను ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ఆర్వోఆర్‌లోని వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయనున్నారు. సాగు భూముల రిజిస్ట్రేషన్‌తోపాటు మ్యుటేషన్ జరిగిన ప్రతిసారి ఆన్‌లైన్ గ్రామ రికార్డుల్లోనూ మార్పులు జరుగుతాయి. ఈ వివరాలన్నింటినీ ఏటా డిసెంబరు 31న ముద్రిస్తారు. దీనివల్ల ఆన్‌లైన్‌లోనే కాకుండా ముద్రిత దస్త్రాలు కూడా అందుబాటులో ఉండనున్నాయి.

**చెరువులు మాయం కాకుండా**

రాష్ట్రంలో చెరువులు, కుంటలకు చెందిన భూములు పెద్దఎత్తున మాయమవుతున్నాయి. ఈ కబ్జాలను కట్టడి చేయడానికి ఏటా ఒక రిజిస్టర్‌ను నిర్వహిస్తారు. విస్తీర్ణం, ఎఫ్టీఎల్, బఫర్‌జోన్ ప్రాంతాలు, ఆయకట్టు, సాగునీటి కాలువలు, చెరువులు లేదా కుంటలోకి నీటిని తెచ్చే పాటు కాలువల వివరాలనూ నమోదు చేస్తారు. ఆన్‌లైన్‌లోనూ ఈ వివరాలు అందుబాటులో ఉంటాయి. దీనివల్ల కబ్జా జరిగితే పాత రికార్డుల ఆధారంగా చర్యలు తీసుకోవచ్చని అధికారులు వెల్లడించారు.

సమయం
www.samayamdaily.net



# వరంగల్ సభను విజయవంతం చేయాలి

**: ఎమ్మెల్యే కాలేరు**

అంబర్ పేట, ఏప్రిల్ 17, సమయం న్యూస్ : అంబర్ పేట్ డివిజన్ ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ లో డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా అంబర్ పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ గారు అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ గారు విచ్చేశారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వరంగల్ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు బస్తి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలియజేస్తూ,



పది సంవత్సరాలు పార్టీ అధికారంలో ఉండగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల్ని ఆదుకోవడమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన నాయకులు కేసీఆర్ గారు అని తెలియజేశారు,కార్యకర్తలకు ఏ కష్టం ఉన్న వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే గారు తెలియజేశారు,27వ తారీఖున ఉదయం డివిజన్ లో పార్టీ జెండాలని ఆవిష్కరించి ప్రతి ఇంటిపై పార్టీ జెండాని ఎగురవేయాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు మైనార్టీ నాయకులు పార్టీ అనుబంధ సంస్థ సభ్యులు,మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ జిల్లాలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలి

**: ఎమ్మెల్యే కాలేరు**

**అంబర్ పేట, ఏప్రిల్17, సమయం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఈ నెల 27 న నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చి సభ ను విజయవంతం చేయాలని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. గురువారం అంబర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముది రాజ్ అధ్యక్షతన న్యూ పటేల్ నగర్ లోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అంబర్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు నియోజకవర్గంలోని వీధి నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాల్లో పార్టీ జెండాలను ఎగురవేయాలన్నారు. జండా ఎగురవేసి సభకు వెళ్లాలన్నారు. అందరికీ రవాణా, బోజన సదుపాయం అందజేస్తామన్నారు. అంబర్ డివిజన్ కార్పొరేటర్ విజయకుమార్ మాట్లాడుతూ బహిరంగ సభకు రికార్డు స్థాయిలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జాఫర్ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, అమనూరి సతీష్, లింగారావు, నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు

# కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు..

**: మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి**

కరీంనగర్ ఏప్రిల్ 18 సమయం న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ పేరిట కోతలు విధించకుండా కొనుగోళ్లు చేపడతామని కరీంనగర్ జిల్లా మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి, మానకొండూర్, రంగపేట, పచ్చునూరు, వెల్ది, వేగురుపెల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇక నుంచి తాలు, తేమ, తరుగు పేరిట ఎలాంటి కోతలు ఉండని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. దళారుల బారినపడకుండా ఉండేందుకు వరి, పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. రైతాంగానికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అందుకే ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గతంలో పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిందని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ రైతులను ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి



భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతుల బాగు కోసం పాటుపడుతున్నదని ఆయన చెప్పారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ 500 బోనస్ ఇస్తున్నదన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మానకొండూర్ మండల తహశీల్దార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, పి.కనుకయ్య, శ్రీనివాస్ రావు, ఎం నాగిరెడ్డి, బి.మల్లయ్య గౌడ్, ఎన్.బాబు రావు, దాసరి శంకర్, వాల అంజుత్ రావు, బోళ్ల మురళీధర్, సాయిరి దేవయ్య, మాడ తిరుపతి రెడ్డి, కనుకం అశోక్, కొండ్ర సురేష్, రొంటాల లక్ష్మారెడ్డి, శ్రీధర్,సుధగోని తిరుపతి గౌడ్, ఇర్ఫాన్, మడపు ప్రేమ్ కుమార్, కనుకం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

*** రైతుల పక్షపాతి కాంగ్రెస్ సర్కార్**

రైతుల సంక్షేమానికి కట్టుబడటమే కాకుండా వారికి మరింత మేలు చేయాలన్న కృతనిశ్చయంతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మానకొదూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం రేణిగుంట, కొత్తపల్లి, నుస్తులాపూర్, నల్లగొండ, మక్తపల్లి, బాలయ్యపల్లి, పర్లపల్లి, మొగిలిపాలెం, నర్సింగాపూర్, పోలం పల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల, గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతాంగానికి మేలు చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే రైతు రుణమాఫీ అమలు చేసిందన్నారు. ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా రెండు లక్షల వరకు గల రైతుల రుణాలను మాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కు దక్కిందన్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,300 చెల్లించి కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని, దొడ్డు వడ్లకు రూపాయలు 2320 ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని వ్యాపారులకు కాకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,కుంట రాజేందర్ రెడ్డి,శ్రీగిరి రంగారావు,బుధారపు శ్రీనివాస్, ఎస్. కొండల్ రావు, గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, రెడ్డిగాని రాజు, నోముల అనిల్,ఎలుక రాజు, గోదారి తిరుపతి, పొన్నాల చిరంజీవి, మార్క నర్సయ్య, పెంట వినోద్ కుమార్, చిట్టి బాబు,కె.సంపత్,జొన్నవగడ్డ లింగయ్య, చిరుతల శ్రీధర్, గట్టు మల్లేశం, దుబ్బాల నర్సయ్య, తూముల శ్రీనివాస్, ఎస్,తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వర్షం నీళ్లు పోయే విధంగా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

*** కార్పొరేటర్ ఇ. విజయకుమార్ గౌడ్**

అంబర్ పేట, ఏప్రిల్ 18, సమయం న్యూస్: అంబర్ పేట ప్రెంనగర్ లో వర్షం నీళ్లు పోయే విధంగా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అనీ కార్పొరేటర్ ఇ. విజయకుమార్ గౌడ్ అన్నారు. బుధవారం అంబర్ పేట డివిజన్ గ్రీన్ ల్యాండ్ హోటల్, ప్రేమ్ నగర్ తదితర బస్తీలలో వర్షం వాటర్ పైప్లైన్ పనులను అంబర్ పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల రావణ సౌకర్యాలకు ఇబ్బంది లేకుండా వరద ముప్పు లేకుండా భవిష్యత్తులో ఇబ్బంది తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక కాంట్రాక్టర్ కి, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బస్తీవాసులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**మందమర్రి, ఏప్రిల్ 18 సమయం న్యూస్:** పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో శుక్రవారం క్రైస్తవులు ఉపవాస ప్రార్ధనలతో గుడ్ ఫ్రైడే వేడుకలను నిర్వహిస్తూ, యేసు క్రీస్తు శిలువపై పలికిన 7 వాఖ్యలను ధ్యానించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవ బంటు జెర్మీయా మాట్లాడుతూ, క్రీస్తు ప్రేమ, త్యాగం, క్షమ అందరికీ అనుసరణీయమన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు జీవితాన్ని గుర్తు చేసుకోవటం, ప్రపంచ మానవాళి కోసం ఆయన పడిన తపన ప్రజలందరికీ గుర్తు చేయటం గొప్ప విషయమని తెలిపారు. క్రీస్తు జీవితాన్ని ప్రజలందరూ గుర్తుంచుకోవాలని, యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటి సభ్యులు రవి, రాజరత్నం, సంజీవయ్య, కిషోర్, సంధ్య, రీటా, మధుసూదన్ లు పాల్గొన్నారు.





## వడగండ్ల వర్షా నికి వరి పంట నష్టం

**నర్సాపూర్ ఏప్రిల్ 18, (సమయం న్యూస్) :** గురువారం సాయంత్రం కురిసిన వడగండ్ల వర్షానికి వరి పంటలు పూర్తి దెబ్బతిన్నాయి చేతి వచ్చిన పంటలు వర్షానికి తడిసి వడ్లు నేలపాలు కావడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది .నర్సాపూర్ మండలం బ్రాహ్మణ పల్లి గురిజ తండా రుస్తుం పేట,పెద్ద చింతకుంట చిన్న చింతకుంట,లింగాపూర్ గొల్ల పల్లి,బ్రాహ్మణ పల్లి, తిరుమలపూర్ గ్రామాలలో నష్ట పోయిన రైతులను ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పరామర్శించి రైతులకు మనో ధైర్యాన్ని అందించారు ఈ కార్యక్రమంలో యం ఆర్ ఓ శ్రీనివాస్ వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకై... కబడ్డీ టోర్నమెంట్

*** పోలీసుల వినూత్న కార్యక్రమం**

*** ఏప్రిల్ 25 నుండి కబడ్డీ టోర్నమెంట్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 సమయం న్యూస్:** సమాజంలో డ్రగ్స్ శాశ్వతంగా నిర్మూలించేందుకు తాండూర్ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ, యువత డ్రగ్స్ వైపు దృష్టి సారించకుండా ఉండేందుకు, డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ స్థాయిలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తాందూరు సిఐ కుమారస్వామి తెలిపారు. శుక్రవారం జిల్లాలోని తాండూర్ సీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాండూర్ సర్కిల్




కార్యాలయ ఆవరణలో బెల్లంపల్లి సబ్ డివిజనల్ స్థాయిలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతి మండలానికి రెండు టీంలు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చునని, మొత్తం 20 టీంలు పాల్గొనే ఈ టోర్నమెంట్ ను ఏప్రిల్ 25న రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ప్రారంభించనున్నారని తెలిపారు. యువత చైతన్యవంతులైతేనే డ్రగ్స్ ను సమాజం నుంచి ప్రాలద్రోలవచ్చున్నారు. యువత ఈ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొని, కార్యక్రమాన్ని, పోలీసుల అనుకున్న లక్ష్యం నెరవేరేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్, మాదారం, కన్నెపల్లి ఎస్ఐ లు కిరణ్ కుమార్, సౌజన్య, గంగరాం లున్నారు.

## సంపాదకీయం

## ప్రజా సమస్యలపై
# పోరాడేదెవరు..?

దేశంలో సమస్య ఏదైనా ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిరది. ఆయా వర్గాలు తమ అవస్థలను తెలియ చేసేందుకు ఎక్కడికక్కడ ఉద్యమ రూపంలో ప్రభుత్వాలకు తెలియచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పార్లమెంట్, అసెంబ్లీలు అధికార పార్టీ, విపక్షాల సొంత ఎజెండాలతో నడుస్తున్నాయి. కేంద్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, ఆయా రాష్ట్రాల్లో పాలక,ప్రతిపక్షాలు కూడా సొంత ఎజెండానే అనుసరి స్తున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరగడం లేదు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై అందరిదీ ఒకటేదారి. ఈ క్రమంలో జాతీయస్థాయి ఉద్యమం చేస్తేనే విపక్షాలను ప్రజలు నమ్ముతారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తేనే ఇది సాకారం అవుతుంది. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్ధానికి కదిలినా ప్రజలు నమ్మరని గుర్తించాలి. ఇడి కేసులపై ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ కూడా అసలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదు. కేవలం తన రాజకీయ లబ్ధికి అవసరమైన విషయాలపైనే పోరాటాలను, విమర్శలను ఎంచుకుంటోంది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి ఉద్యమం చేయడానికి అడపాదడపా లెఫ్ట్ పార్టీలు రంగంలోకి దిగుతున్నా..వాటి బలం చాలడం లేదు. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. ఈ దశలో ఇక ఉమ్మడిగా పోరు చేయడానికి అన్ని పార్టీలను కలుపుకుని పోవడానికి సిద్ధం కావాలి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసిపోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం అసవరమని అన్ని పార్టీలు గుర్తించాలి. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతకృతను క్యాష్ చేసుకోవాలని బిజెపి ఊస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో నేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం దేశంలో ఏర్పడిరది. ఎందుకంటే పెట్రో, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు వంటివాటిపై పోరాడాల్సిన అసవరం నిరంతరంగా ఉంది. ఉత్తరాదిలో పది రాష్ట్రాల్లో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నా..వారిలో నిజాయితీ కానరావడం లేదు. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులు దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిరది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ హామీలు అటకెక్కాయి. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. గత పదేళ్ల యూపిఎ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకు పోయిందన్న ఇమర్శలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదు. దేశంలో రైతుల వద్ద భూములను వివిధ పరిశ్రమల అవసరాల కోసం బలవంతంగా లాక్కొంటున్న తీరును ఎండగట్టాల్సి ఉంది. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోంది. ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కులగణన కూడా కేవలం రాజకీయ లబ్ధి కోసం తప్ప మరోటి కాదు. నిరుద్యోగం పెరిగింది. ఉన్న ఉద్యోగాలు ఊడి పోతున్నాయి. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ బలంగా నాటుకుంది. కార్పొరేట్ శక్తుల ప్రభావం ప్రభుత్వ పాలనలోకి చొచ్చుకొచ్చేందుకు తలుపులు తెరిచారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయి. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ప్రజలు గుర్తించారు. ఈ మేరకు దగాపడ్డ వర్గాలను కలుపుకుని ఉద్యమించేందుకు ఉద్యుక్తులు కావాల్సి ఉంది. ప్రజలే తమ సమస్యలను ఎజెండాగా చేయాలి. ఆయా రంగాల్లో ఉన్న వారిని గుర్తించి సమస్యలపై జాతీయస్థాయి పోరాటాలు ఉధృతం చేయాలి. ఇందుకు కలసివచ్చే రాజకీయ పార్టీలను కూడా కలపుకుని పోవాలి. ట్రంప్ సుంకాలు, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆర్థివేత్తలు అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. పెరిగిన ధరల వలన కొనుగోలు శక్తి తగ్గుతోంది. పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించకపోవడం వలన రవాణాఛార్జీలు పెరిగి ధరలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. విపక్షాలు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టిసారించాలి.

# మైన్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన ఏఐటీయూసీ

**మందమర్రి, ఏప్రిల్ 18 సమయం న్యూస్:** సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిపై గని యజమాన్యం గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)తో నిర్వహించిన మైన్ కమిటీ సమావేశాన్ని ఏఐటియుసి మైన్ కమిటీ సభ్యులు బహిష్కరించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని బైకాట్ చేస్తూ, సమావేశం నుంచి బయటికి వచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ గని కార్యదర్శి గాండ్ల సంపత్ మాట్లాడుతూ, గనికి కొత్తగా వచ్చిన మేనేజర్ మొండి వైఖరికి నిరసనగా మైన్ కమిటీ సమావేశాన్ని బైకాట్ చేయడం జరిగిందని తెలిపారు. గతంలో జరిగిన మైన్స్ కమిటీ సమావేశంలో యాజమాన్యం దృష్టి తీసుకు వచ్చిన సమస్యలను ఇంతవరకు పరిష్కరించలేదని ఆరోపించారు. ఈ విషయమై సభ్యులు గని మేనేజర్ ను ప్రశ్నిస్తే, మేనేజర్ తాను పిట్ కార్యదర్శితో మాట్లాడను, కమిటీ సభ్యులతోనే మాట్లాడతానని యూనియన్ ను కించపరిచేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అదే విధంగా తానే గని మేనేజర్ నని అంటూ స్వయంగా కార్మికులకు తన ఫోన్ నెంబరు ఇచ్చి, ఏదైనా సమస్య ఉంటే యూనియన్లకు కు సంబంధం లేకుండా, నేరుగా తనని కలవాలని చెబుతూనే, కార్మికులు సమస్యలపై ఆయనను కలిస్తే, వారితో ఇబ్బందిగా మాట్లాడటమే కాకుండా, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. గత ఆర్థిక సంవత్సరంలో ప్రశాంతంగా గని 107 శాతం బొగ్గు ఉత్పత్తి సాధిస్తే, కొత్తగా వచ్చిన మేనేజర్ కార్మికుల్లో అలజడి సృష్టిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా మేనేజర్ తన మొండి వైఖరిని మార్చుకోకుంటే గుర్తింపు కార్మిక సంఘంగా ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.




# గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న నిందితుల అరెస్టు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 సమయం న్యూస్:** జిల్లాలోని జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిని అక్రమంగా తీసుకువచ్చి, వినియోగించడంతోపాటు గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ ఏసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేలాల, కిష్టాపూర్ గ్రామాలకు చెందిన దుర్గం సాయి కార్తీక్, సుందిళ్ళ సంపత్, ప్యాగా శేఖర్ అను 3గురు వ్యక్తులు అప్పుడప్పుడు ఆసిఫాబాద్ కి వారి మోటార్ వాహనాల పై వెళ్ళి, అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి సుమారు 500 గ్రాముల వరకు గంజాయిని కొనుక్కొని వచ్చి, కొంత గంజాయిని తాగుతూ, మిగిలిన గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్ లుగా చేసి, ఒక్కో ప్యాకెట్ కి 500 రూపాయల చొప్పున గంజాయి తాగే వారికి అమ్ముతూ, వచ్చిన డబ్బులను జల్సాలకి వాడుకుంటారని తెలిపారు. వారం రోజుల క్రితం వారు వారి ద్విచక్ర వాహనంపై ఆసిఫాబాద్ కు వెళ్ళి, అక్కడ గుర్తుతెలియని వ్యక్తి దగ్గర సుమారు 500 గ్రాముల గంజాయిని 5వేల రూపాయలకి కొనుక్కొని వచ్చి, కొంచెం గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లు చేసి, గంజాయి తాగే చుట్టూ పక్కల ఏరియాలో వారికి అమ్మి, వచ్చిన డబ్బులను జల్సాలకి వాడుకున్నారని, మిగిలిన గంజాయిని సుందిళ్ళ సంపత్ వద్ద ఉంచి, శుక్రవారం ఈ ముగ్గురు వ్యక్తులు గంజాయిని ఎవరికైనా అమ్ముదామని పట్టుకొని వచ్చి, వేళాల లోని ఇసుక క్వారీ వద్ద ఉండగా, పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందని వివరించారు. వారిని విచారించి, సుందిళ్ళ సంపత్ వద్ద నుండి 290 గ్రాముల గంజాయి, సెల్ ఫోన్, ద్విచక్ర వాహనం (టిఎస్07ఇక్యూ5592) ను, అదేవిధంగా దుర్గం సాయి కార్తీక్ నుండి సెల్ ఫోన్, ద్విచక్ర వాహనం (ఏపి12ఎం1641) ను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సిఐ వేణుచందర్, జైపూర్ ఎస్ఐ జి శ్రీధర్, అదనపు ఎస్ఐ వి రామలక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ నేతలపై పెట్టిన అక్రమ చార్జ్‌షీట్లను
# ఖండించిన కాంగ్రెస్ నాయకులు..బోధన్‌లో నిరసన


బోధన్ పట్టణం, 18 ఏప్రిల్, సమయం న్యూస్ : కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జ్‌షీట్‌లో నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బోధన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నేతలు శుక్రవారం రోజున స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మీద తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అక్రమంగా కేసులు పెట్టి రాజ్యాంగ బద్ధంగా పోరాడే కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలని ప్రయత్నించడం అన్యాయమని తెలిపారు. వారి ప్రకారం, గుజరాత్ లో రాహుల్ గాంధీ పట్ల ప్రజల మద్దతును చూసి భయపడిన బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు అక్రమ కేసులు పెట్టడం ప్రారంభించిందని చెప్పారు. బీసీ డిక్లరేషన్ చేసే ధైర్యం కూడా లేకపోవడంతో, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము శరత్ రెడ్డి, టౌన్ యూత్ ప్రెసిడెంట్ తలారి నవీన్, మీర్ నజీర్ అలీ, డబ్బు, గుండేటి రాములు, హర్షద్ జుంబాలి, భూమేష్, కిషోర్, మైనార్టీ అధ్యక్షుడు కలీం, ఎస్టి సెల్ నాయకులు సాయి కృష్ణ, హైమత్, సలీం, ఇమ్రాన్, ఆర్ నవీన్, జునేత్, కమర్, ఇనాయత్ అలీ, అశోక్, తరుణ్ రాజు తదితర యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమాజ శాంతిని
# కమ్యూనిటీ పెద్దలు బాధ్యతగా తీసుకోవాలి

* **హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ సుజోయ్ పాల్**

**హన్మకొండ ఏప్రిల్18, (సమయం న్యూస్) :** సమాజంలో వ్యక్తులు, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి శాంతియుతమైన సమాజాన్ని స్థాపించడానికి కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవ సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను చీఫ్ జస్టిస్ శుక్రవారం ఉదయం హనుమకొండలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ప్రసంగిస్తూ ఏ వివాదమైనా ఒక వ్యక్తికి వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తుల సమూహాల మధ్యనో ఏర్పడుతుందని, అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారన్నారు. అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు వారికి నచ్చచెప్పినట్లయితే వివాదాలు సుహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్వి ధానమన్నారు. మొదటి సారిగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో ఈ విధానం విజయవంతం అయిందని పేర్కొన్నారు. సమాజంలోని కమ్యూనిటీ పెద్దలు కోర్టుల దాకా రాకుండా వేల సంఖ్యలో వివాదాలను పరి ష్కరించారన్నారు. ఆ తరువాత ఈ విధానం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చేరి అక్కడ కూడా విజయవంతమైందన్నారు. అయితే 2023వ సంవత్సరంలో వచ్చిన మీడియేషన్ చట్టం ఈ విధా నానికి చట్టబద్ధత కల్పించిందని ఆయన అన్నారు. ముఖ్యంగా గత కొన్ని దశాబ్దాలుగా భార్యాభర్తల మధ్య తగాదాలు, తల్లిదండ్రులు పిల్లల మధ్య తగాదాలు సమాజంలో పెరిగి పోతున్నాయని వీటికి చక్కటి పరిష్కారం కమ్యూనిటీ మీడియేషన్ అని జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం, ఇంటిలో సర్ది చెప్పే పెద్దలు లేకపోవడం భార్యాభర్తల మధ్య ఇగోలు ఏర్పడి వారి మధ్య వివాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని అన్నారు. వివాదాలను సమాజ కమ్యూనిటీ పెద్దలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.న్యాయస్థానాలలో కేసులు ఉంటే, ఇరుపక్షాలలో ఒకరు గెలిస్తే మరొకరు పైకోర్టుకు వెళ్తారని కానీ కమ్యూనిటీ మీడియేషన్ విధానంలో వివాదం పరిష్కారమైతే వ్యక్తులే కాకుండా కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని ఇటువంటి గురుతర బాధ్యతను పెద్దలు తమ భుజస్కంధాల మీద వేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మధ్యప్రదేశ్లోని గ్వాలి యర్ లో ఒక విశ్రాంత వైస్ ఛాన్సలర్ కమ్యూనిటీ మీడియేటర్ గా సాధించిన విజయాలను వివరించారు. కలహిస్తున్న భార్య భర్తలకు ఒక తండ్రి లాగా తాత లాగ నచ్చచెప్పి వారిని కలిపినట్లు ఆయన చెప్పారన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్.పంచాక్షరి మాట్లాడుతూ నిజామాబాద్, కామారెడ్డి, హైదరాబాద్ లో ఈ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు విజయవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. గత ఏప్రిల్ ఏడవ తారీకున కామారెడ్డి లో ఒకేసారి 12 కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు బి వి నిర్మల గీతాంబ, సిహెచ్ రమేష్ బాబు ఇతర జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్ హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం. సాయి కుమార్, క్షమా దేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.



సమయం

www.samayamdaily.net



# పార్ట్- బి లో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం

* అబాదీ ఇళ్లకు కూడా డాక్యుమెంట్లు
* త్వరలో భూభారతి టోల్ఫ్రీ నెంబర్
* గిరిజన ప్రాంత సమస్యలపై కమిటీ ఏర్పాటు
* రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ వెంకటాపూర్ భోరజ్ ఏప్రిల్18 (సమయం న్యూస్): గత బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు ములుగు జిల్లా వెంకటాపూర్ లో మంత్రులు కొండ సురేఖ, సీతక్కతో కలిసి భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. తర్వాత ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలం పుసాయ్ గ్రామంలో భూభారతి చట్టంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో మంత్రిగారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారు. గత బిఆర్ఎస్ పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు. గతంలో గులాబీ దళం కోసం కేసీఆర్ 2020 ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025 భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం. రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాసగృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం. ధరణి దళారులు, గులాబీ పార్టీ గులాములు ఇచ్చే డబ్బుతో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని పడగొడితే మీరు ఊరుకుంటారా? అని మంత్రి పొంగులేటి ప్రశ్నించగా ఊరుకోం అని ప్రజల నుంచి స్పందన వచ్చింది. భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఎ కార్యాలయంను అనుసంధానించే టోల్ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం. గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్రప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.



# నాయిని కన్నయ్య కుటుంబానికి న్యాయం చేస్తాం

* జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు హామీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 సమయం న్యూస్:** ఆదివాసి నాయిని కన్నయ్య కుటుంబానికి న్యాయం చేస్తామని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. జిల్లాలోని మంగనపల్లిలో ఆదివాసి మరణం, పేదలు ఎదుర్కొంటున్న సమస్యపై జిల్లాలోని నీల్వాయి పోలీస్ స్టేషన్ లో జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ లు ఆదివాసి, సిపిఎం నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాయని కన్నయ్య కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు పెత్తందారులు ఆక్రమించుకున్న భూమిని ఇప్పిస్తూ, వారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున రావాల్సిన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నెం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొడేంకి చందు, టిఏజిఎస్ జిల్లా అధ్యక్షుడు బాగుల రాజన్న, ఏఐఏడబ్ల్యూయు జిల్లా అధ్యక్షుడు ఎం బ్రహ్మయ్య, నాయకులు మరల మల్లేశ్వరి, శంకర్, మల్లేష్, జయక్క, కమల, నాగమల్లు, కన్నయ్య కుటుంబ సభ్యులు స్వరూప, ఎల్లక్క, పోచయ్య లు పాల్గొన్నారు.

# ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్‌లో ఉత్తమ స్థానంలో నిలిచిన పెంబి బ్లాక్

* జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్

నిర్మల్, ఏప్రిల్ 18, (సమయం న్యూస్): ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన నిర్మల్ జిల్లా పెంబి బ్లాక్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్, 3వ జోన్ లో 2 వ స్థానంలో నిలిచినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ (ఎబిపి) కింద పెంబి బ్లాక్ అక్టోబర్ నెల నుండి డిసెంబర్2024 త్రైమాసికానికి మొత్తం 500 బ్లాక్ లలో ర్యాంకింగ్స్‌లో జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్, 3వ జోన్ లో 2వ ర్యాంక్‌ను సాధించిందన్నారు. దీంతో పెంబి బ్లాక్ అభివృద్ధి కోసం 1 కోటి రూపాయల అవార్డును కూడా సాధించిందన్నారు. ఇది ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పోషకాహారం, వ్యవసాయం, సామాజిక అభివృద్ధి, ప్రాథమిక మౌలిక సదుపాయాలు వంటి కీలక రంగాలతో సహా, 40 రంగాల పనితీరు సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లు సాధ్యమైనట్లు తెలిపారు.



జూలై 2024లో నిర్వహించిన సంపూర్ణనాత్ అభియాన్, పనితీరును మెరుగుపరచడంలో కూడా ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందన్నారు. అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా అధికారులు, పెంబి మండలం అధికారులు, ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రతినిధి నవీన్ ల కృషి, ప్రజల సహకారంతో ఈ అద్భుతమైన విజయం దక్కిందని కలెక్టర్ అభినందనలు తెలిపారు.





# సర్వ మానవాళి శ్రేయస్సుకై ఏసుక్రీస్తు శిలువ మరణం

* బెతెస్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**మందమర్రి, ఏప్రిల్ 18 సమయం న్యూస్:** సర్వ మాలి మానవాళి శ్రేయస్సు కోసం ఏసుక్రీస్తు శిలువ మరణం పొందాడని బెతెస్తా వాలంటరీ ట్రస్ట్ అధ్యక్షుడు కే ఆనంద్ తెలిపారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాల చెట్టు ప్రాంతంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె ఆనంద్ మాట్లాడుతూ, ఏసుక్రీస్తు శిలువ మరణం పొందిన రోజును శుభ శుక్రవారంగా పాటించడం జరుగుతుందని. వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు స్టీఫెన్, డబ్ల్యు సురేందర్, సిహెచ్ మల్లేష్, జాన్ లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం

* పీర్జాదిగూడలో "చలో వరంగల్" వాల్ పోస్టర్ ఆవిష్కరణ..
* పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి.



**సమయం న్యూస్, ఫిర్జాదిగూడ:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ 25రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపిచ్చారు. ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న వేడుకలకు సంబందించిన వాల్ పోస్టర్ను మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...16 నెలల నుంచి కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది.. కాంగ్రెస్ వచ్చింది నీళ్లు బంద్ అయినాయి... కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది.. కాంగ్రెస్ వచ్చింది రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయిందదాంటూ ఏద్దెవా చేశారు. కేసిఆర్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని ప్రజలు కాంగ్రెస్, మాయమాటలను నమ్మి మోసపోయామని ఇప్పుడు మళ్ళీ కెసిఆర్, కేటీఆరే కావాలంటున్నారని, ఈనెల 27న వరంగల్ బీఆర్ఎస్ పార్టీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుల లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ప్రభు, ఆంజనేయులు, బాలరాజు, వెంకట్, యాసారం మహేష్, జోగిరెడ్డి, శంకర్, రాజశేఖర్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మడిదల లో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**గుమ్మడిదల, ఏప్రిల్ 18, సమయం న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీలోని నల్లవల్లి, ప్యారానగర్ పరిధిలో ప్రతిపాదిత డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో 73 వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు సిజేఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుండి 17వ తేదీ వరకు తహసిల్దార్ కార్యాలయంలో డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ వినతులను తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వడం జరిగిందని. ఇకనైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ప్రజాభిప్రాయం మేరకు డంప్ యార్డును పూర్తిగా రద్దుచేసి, ఈ ప్రాంత ప్రజలకు రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, గ్రామప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల భూ సమస్యలకు

# శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి లక్ష్యం

* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు





**మెదక్ ఏప్రిల్18, (సమయం న్యూస్):** భూభారతి పోర్టల్ అమలులో భాగంగా శుక్రవారం అల్లాదుర్గ మండలం చేవెళ్ల గ్రామంలో రైతు వేదికలో భూభారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ మల్లయ్య కాగ్రెస్ మండల ప్రెసిడెంట్ శేషా రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మెయింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అక్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసుకునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, రైతులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సభ జయప్రదం చేయండి

* **హాజరుకానున్న ఎమ్మెల్యే ప్రభాకర్**
* **చలో వరంగల్ కార్యక్రమానికి కార్యకర్తలకు దిశా నిర్దేశం**



రాయపోల్ ఎప్రిల్ 18 : ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలుకతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ 25 ఏళ్ల పండుగను విజయవంతం చేయాలని రాయపోల్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు. మాజీ ఎంపీపీ. మాజీ జెడ్పిటిసి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. సొసైటీ డైరెక్టర్లు. పార్టీ బూత్ కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు. యువజన కమిటీ సభ్యులు. మైనార్టీ కమిటీ సభ్యులు. ఎస్సీ మోర్చా కమిటీ సభ్యులు వివిధ కుల సంఘాల కమిటీ సభ్యులు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. 27న వరంగల్లో జరిగే సభకు మండలం నుంచి కార్యకర్తలు ఎలా వెళ్లాల్సి ఉంటుందని దశా దిశా నిర్దేశించడం జరుగుతుందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వం లో జరుగనున్న నేపథ్యంలో, ఆ సభకు తరలి వెళ్లేందుకు సంబంధించి ఏర్పాట్ల కోసం చర్చించేందుకు "సన్నాహక సమావేశం" ఏర్పాటు చేయడం జరుగిందన్నారు. మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ఆయా గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తల్లిదవాలని పేర్కొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

* **సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు**
* **నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం**
* **ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు**
* **భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**నిజామాబాద్ ఏప్రిల్ 18 :( సమయం న్యూస్) :** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం డిచ్పల్లి మండలంలోని నడిపల్లిలో, మోపాల్ మండల కేంద్రంలో గల రైతు వేదికలలో వేర్వేరుగా నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు. చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్తోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఐడిసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, నిజామాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిచ్పల్లి మండల స్పెషల్ ఆఫీసర్ యోహాన్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# మైనర్లతో కలిసి మోటార్ సైకిల్స్ చోరీ

* **కేసును ఛేదించిన పోలీసులు**
* **వివరాలు వెల్లడించిన డీఎస్పీ**

**గుమ్మడిదల, ఏప్రిల్ 18, సమయం న్యూస్ :** మైనర్లతో కలిసి మోటారు బైక్లను చోరీ చేస్తున్న ముఠాను గుమ్మడిదల పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను గుమ్మడిదల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం పటాన్ చెరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీముద్దీన్, గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్ రెడ్డి లు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గుమ్మడిదల టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ వైపు నుండి నంబర్ ప్లేట్ లేని పల్సర్ బైక్ పైన ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని ఆపి విచారించగా అందులో ప్రేమ్ కుమార్ (21) మియాపూర్ వాసి, అతనితోపాటు ఏడుగురు మైనర్లు కలిసి గుమ్మడిదల పీఎస్ పరిధిలో రెండు బుల్లెట్ బైక్ లు, ఒక స్కూటీ ని, దుండిగల్ పీఎస్ పరిధిలో రెండు బైకులు, మెదక్ జిల్లా నర్సాపూర్ పిఎస్ పరిధిలో ఒక బైకు, నల్గొండ జిల్లా చిట్యాల పీఎస్ పరిధిలో ఒక్క బైకును, మొత్తంగా ఏడు ద్విచక్ర వాహనాలను చోరీ చేసినట్లు ఒప్పుకన్నారు., వారి నుంచి మొత్తం ఏడు వాహనాల తోపాటు, నాలుగు సెల్ ఫోన్ లను పోలీసులు రికవరీ చేశారు. ఇట్టి కేసును సీసీ కెమెరాల ద్వారా ఛేదించిన సిబ్బంది కిషోర్ అద్వైతరెడ్డిని డీఎస్పీ రవీందర్ రెడ్డి అభినందించారు.

# నెహ్రూ జూ పార్కులో ఫుడ్ కోర్టు ప్రారంభించిన రాష్ట్ర అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ ఎం డోబ్రియల్





**హైదరాబాద్ ఏప్రిల్ 18, సమయం న్యూస్) :** నెహ్రూ జూ పార్క్ లో ఆధునిక సౌకర్యాలతో కూడిన ఫుడ్ కోర్టును అటవీశాఖ అందుబాటులోకి తెచ్చింది. హైదారాబాద్ పర్యాటక ప్రాంతాల్లో తలమానికంగా ఉన్న జూ పార్క్ లో రైనో పేరుతో ఫుడ్ rకోర్టు ప్రారంభమైంది. అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్, హెచ్ఓఓఎఫ్) ఆర్. ఎం.డోబ్రియల్ కొత్త క్యాంటీన్ సేవలను ప్రారంభించారు. జంతు ప్రదర్శన శాలకు వచ్చే సందర్శకులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో భాగంగా అన్ని రకాల సేవలను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దేశంలోనే పేరెన్నిక గల జూ పార్క్ ల్లో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉందని, ఇక్కడికి వచ్చే విజిటర్స్ కు అహ్లాదకరమైన అనుభవం ఉండేలా అంతర్జాతీయ ప్రమాణాలను కల్పించటమే లక్ష్యంగా అటవీశాఖ పనిచేస్తోందని పీసీసీఎఫ్ వెల్లడించారు. జూ పార్క్ మధ్యలో పచ్చని ప్రకృతి మధ్య, రైనో, ఆస్ట్రిచ్, విదేశీ పక్షుల ఎన్ క్లోజర్ల మధ్య భోజనశాల అందుబాటులోకి వచ్చింది. మంచి నాణ్యమైన ఆహార పదార్థాలతో పాటు, మెరుగైన సీటింగ్, ట్రీ గజెబో, పిల్లలకు ప్లే ఏరియా, పరిశుభ్రమైన టాయిలెట్ల సేవలు సందర్శకులకు అందనున్నాయి. జూ సందర్శనకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విజిటర్స్ తో మాట్లాడిన అధికారులు సౌకర్యాలపై ఆరా తీశారు. సెంట్రల్ జూ అథారిటీ (CZA) ప్రమాణాలకు అనుగుణంగా క్యాంటీన్ తో పాటు ఇతర సేవలను అప్ గ్రేడ్ చేస్తున్నట్లు అటవీశాఖ వెల్లడించింది. మొదటిసారిగా పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో అటవీశాఖ జూలో ఈరకమైన సేవలను అందుబాటులోకి తెచ్చింది. జూ సందర్శనకు పెద్ద సంఖ్యలో వచ్చే విజిటర్స్ కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరో మూడు ప్రాంతాల్లో కూడా క్యాంటీన్ల అభివృద్ధి జరుగుతుందని పీసీసీఎఫ్ తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని జంతువుల రక్షణతో పాటు, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పర్యాటకులు కూడా జూ సందర్శనలో ఎలాంటి ప్లాస్టిక్ వాడకుండా స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలూసింగ్ మేరు, జూ పార్క్ డైరెక్టర్ సునీల్ హిరేమత్, క్యూరేటర్ వసంత, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# వివాదాస్పద భూమిలో విద్యుత్ అధికారుల పనులు

* **అడ్డుకున్న గ్రామస్తులు**

**జిన్నారం, ఏప్రిల్ 18,సమయం న్యూస్ :** సంగారెడ్డి జిల్లా మండల పరిధిలోని జిన్నారంలో గత కొంత కాలంగా శివాలయం గుట్ట, సర్వే నంబర్ 58 భూమి వివాదం కొనసాగుతుంది .ఇట్టి వివాదంపై ప్రైవేటు వ్యక్తులు కోర్టుకు వెళ్లగా, గ్రామస్తులు సైతం సర్వే నంబర్ 1 లోని శివాలయం భూమి కోసం కోర్టుకు వెళ్లారు.కాగా విద్యుత్ అధికారులు ఇట్టి వివాదాస్పద భూమిలో ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా కరెంటు స్తంభాలను తొలగించడం వివాదాస్పదంగా మారింది. శివాలయ పరిధి,సర్వే నంబర్ 1లోని భూమిలో ఉన్న కరెంటు స్తంభాలను ఎందుకు తీస్తున్నారని పలువురు గ్రామస్తులు నిలదీశారు.ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా విద్యుత్ అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తహసీల్దార్ ఇట్టి వివాదాన్ని పరిష్కరించాలని కోరిన ఇంతవరకు ఎలాంటి పరిష్కారం చూపడం లేదని గ్రామస్తులు మండిపడ్డారు. ఇకనైనా తహసిల్దార్ చొరవ చూపి ఈ వివాదానికి పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు



నిజామాబాద్, ఏప్రిల్ 18 :(సమయం న్యూస్) : జిల్లాలో ప్రస్తుత వేసవిలో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తినా, ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 6644 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలు, తాగునీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు. అదేవిధంగా, తాగునీటి సమస్య ఉన్నట్లయితే సెల్ నెంబర్ : 7382844951 కు, ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ : 7382844769 కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. idocnizamabad@gmail.com కు మెయిల్ ద్వారా కూడా సమాచారం తెలియజేయవచ్చని అన్నారు. జిల్లా ప్రజలు, రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# కూటమి ప్రభుత్వంలోనే రోడ్లకు మహర్దశ

*** పాలకొండ ఎమ్మెల్యే జయకృష్ణ**

ఏప్రిల్ 18 (సమయం న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్లకు మహర్దశ పట్టింది. గత ప్రభుత్వ హయాంలో రోడ్లు ఎంత అధ్వానంగా ఉన్నాయో అందరికీ తెలిసిందే. కొంత మంది ఒక అడుగు ముందుకేసి రోడ్లపై ఏర్పడిన గుంతలలో చేపలు పడుతూ, వారి నాట్లు వేస్తూ తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. కానీ వైసీపీ హయాంలో ఎలాంటి అభివృద్ధికి




నోచుకోలేని పరిస్థితి. ఇక గిరిజన ప్రాంతాలు, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ప్రాంతాల వైపు వైసీపీ ప్రభుత్వం



చూడని పరిస్థితి. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయి. ఇందులో భాగంగా పాలకొండ నియోజకవర్గంలోని బత్తిలి అలికాం రోడ్డుకు మహర్దశ పట్టింది. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అకుంఠిత దీక్షతో ఇది సాధ్యమైంది. తమకు ఇలాంటి మంచి రోడ్లు వస్తాయని కలలో కూడా ఊహించలేదని.. ఇది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని ఆ ప్రాంతవాసులు ఎమ్మెల్యే జయకృష్ణ మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



## ఉచిత త్రాగునీరు, బట్టర్ మిల్క్ పంపిణీ

**మల్కాజిగిరి 18, (సమయం న్యూస్):** మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ 140 డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వేసవికాలం సందర్భంగా నెలరోజుల పాటు అన్ని ప్రధాన కూడలిలో నిర్వహిస్తున బట్టర్ మిల్క్ పంపిణీ కార్యక్రమం 5వ రోజు కొనసాగుతుంది, పాదచారులకు ఆర్. కే.నగర్, బస్ స్టాప్, మల్కాజ్గిరి వద్ద ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజయ్, దొంతి శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, ప్రభాకర్, అనిత,మురళి, అరుణ్, శ్రీశైలం, మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనది...

*** వైద్య వృత్తిలో నర్సింగ్ సిబ్బంది కీ ఎంతో భవిష్యత్తు ఉంది**

*** కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వి సి డా.పి వి నందకుమార్ రెడ్డి**



**హైదరాబాద్ ఏప్రిల్ 18 ( సమయం న్యూస్):** రోగులకు, రోగాలకు అడ్డుగా ఉండి వారి ప్రాణాలను రక్షించబోయే వారే నర్సులు. దీప్తి గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్స్టిట్యూట్ గ్రాడ్యుయేషన్ డే లో కాళోజి యూనివర్సిటీ వీసీ డా. పి. వి. నందకుమార్ రెడ్డి వెల్లడి. దీప్తి గ్రూప్ అఫ్ నర్సింగ్ ఇన్స్టిట్యూట్ గ్రాడ్యుయేషన్ డేలో భాగంగా క్లాస్ అఫ్ 2019 20, 2020 21 బ్యాచ్ లకు చెందిన 120 మంది నర్సింగ్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థినులకు కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ VC డా. నందకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే, కాలేజీ బెస్ట్ స్టూడెంట్స్ ఆఫ్ ది ఇయర్, టాపర్ ఆఫ్ ద కాలేజ్ లాంటి అవార్డులను గౌరవ వీసీ, రిజిస్టర్, ఇన్స్టిట్యూట్ చైర్మన్ చేతుల మీదుగా విద్యార్థులు అందుకున్నారు. ఈ సందర్భంగా వైట్ ఛాన్సలర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి మాట్లాడుతూ... వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని వెల్లడించారు. వైద్యంలో నర్సుల నుండి మొదటగా మెలుకువలు నేర్చుకున్నానన్నారు. దీప్తి గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు రోబోయే రోజుల్లో ప్రపంచం వ్యాప్తంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఇటీవల థాయిలాండ్ లో భూకంపం వచ్చినపుడు ఒక వీడియోతో వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చిన్న పిల్లల ప్రాణాలు కాపాడిన వీడియో చూసానన్నారు . రోగులకు, రోగాలకు మీరు అడ్డుగా ఉండి వారి ప్రాణాలను రక్షించాబోయే వృత్తి నర్సింగ్ సిబ్బందిదన్నారు. మీకు నర్సింగ్ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్టార్ తెలంగాణ స్టేట్ నర్సింగ్ కౌన్సిల్ B విద్యావతి మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ఎన్నో ఉద్యోగ నర్సింగ్ సిబ్బందికి సేవారంగంలో అవకాశాలు ఉన్నాయన్నారు. నర్సింగ్ సిబ్బందికి దేశ, విదేశాలలో సేవలు అందించేందుకు ప్రభుత్వం నుండి అవకాశలు కల్పిస్తామన్నారు. పెద్ద, పెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్ తో MOU లు చేసి త్వరిత గతిన ఉద్యోగాలు వచ్చేలా నర్సింగ్ కౌన్సిల్ నుండి కృషి చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ సిబ్బందికి ఉజ్వల భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశిష్ట అతిథులు ఉస్మానియా యూనివర్సిటీ మాజీ డీన్, TGO's వైస్ ప్రెసిడెంట్ Prof గడ్డం మల్లేశం మాట్లాడుతూ... నర్సింగ్ సేవ ఉద్యోగం కాదు, ఇది ఒక ధర్మం, ఒక పవిత్రమైన సేవాపథం గా అభివర్ణించారు. Dr B R అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు.. అన్న పదానికి మీరు సరైన అర్థం అన్నారు... మీరు నేర్చుకున్న ఈ చదువు రోగాలపైన పోరాటం అనే వైద్యం తో ఎంతో మంది జీవితాల్లో చిరునవ్వులు తేవాలని కోరుకున్నారు., మీరు కేవలం విద్యను కాదు, ఒక జీవన మార్గాన్ని స్వీకరిస్తున్నారనీ వెల్లడించారు. - అదే నర్సింగ్ సేవ ఇది ఉద్యోగం కాదు, ఇది ఒక ధర్మం, ఒక పవిత్రమైన సేవా పథం గా సేవలు అందించాలన్నారు. అలాగే, "మనము ఎంత చేశామని కాదు..,, ఎంత ప్రేమతో చేసామో ముఖ్యము." నర్సింగ్ అంటే ప్రేమతో కూడిన తాకిడి, భరోసా కలిగించే మాట, ఓదార్పు ను ఇచ్చే నవ్వు అన్నారు. తల్లిదండ్రులరా మీ బిడ్డలు ఈ రోజు విజయం సాధించడానికి మీరు చేసిన త్యాగం వల్లే ఇది సాధ్యమైందన్నారు . ." నర్సింగ్ చదువు ప్రోత్సహించిన తల్లి తండ్రుల సేవగుణం చాలా గొప్పది అని వెల్లడించారు. అనంతరం, జి వెంకట్ నారాయణ తెలంగాణ నార్సింగ్ ఇన్స్టిట్యూట్ అధ్యక్షులు మాట్లాడుతూ ...ప్రస్తుత కాలంలో దామోదర్ రాజనర్సింహ గారు వైద్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నర్సింగ్ కాలేజీలకు మహర్దశ మొదలైందన్నారు . విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాలలు ఏ విధంగా ఉండాలో ప్రతిక్షణం మంత్రి తీసుకుంటున్న చర్యలను స్వాగతించారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎన్నో ఉద్యోగ అవకాశాలను కల్పించబోతుందన్నారు . మీరందరూ అదృష్టవంతులని ప్రత్యేకంగా మంత్రిగారికి ఈ విషయంలో ఎంతగానో కృషి చేసిన మీ దీప్తి కాలేజ్ మేనేజ్మెంట్ చైర్మన్ అయిన కొండేటి మల్లయ్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . దీప్తి గ్రూప్ అఫ్ నర్సింగ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ కొండేటి మల్లయ్య గారు పెద్దలు అనుభవం ఉన్న గొప్ప వారు చెప్పిన విధంగా ఉంటూ దేశ వ్యాప్తంగా సేవల్లో ముందు ఉండాలి. కొరోనా ఒక్కటి చాలు నర్సుల విలువ తెలిసిందన్నారు . గౌరవ అర్యోగ శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా నర్సింగ్ విద్యకి ఎంతో ప్రాధాన్యత ఇస్తు విద్యాసంస్థలకు ప్రోత్సాహం ఇస్తున్నారన్నారు . వారి కోరిక మేరకు రాబోయే నర్సింగ్ ఉద్యోగాలకు వన్ ఇయర్ మీకు కోచింగ్ ఇస్తామని ప్రకటించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా కళాశాల విద్యార్థులు వివిధ సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కె ఎస్ రత్నం, డి సామి రెడ్డి జనరల్ సెక్రెటరీ తెలంగాణ ఇన్స్టిట్యూషన్ మేనేజ్మెంట్ అసోసియేషన్, వి చిన్నారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ నర్సింగ్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్, డాక్టర్ ప్రమోద్ ఎండి డైరెక్టర్ ఆఫ్ కొండేటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, డాక్టర్ దీప్తి కొండేటి, కొండేటి లక్ష్మి, జీ వనజ రెడ్డి, ప్రిన్సిపల్ దీప్తి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ హైదరాబాద్ , జయ కుమారి ప్రిన్సిపల్ దీప్తి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నల్గొండ గారితో పాటు కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## చలో వరంగల్ సభకు మేము సిద్ధం

**మల్కాజిగిరి 18(సమయం న్యూస్):** మల్కాజిగిరి 139 డివిజన్ లో ఈరోజు ఉదయం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ మురుగేష్ గారి ఆధ్వర్యంలో ఈనెల 27న జరగబోయే టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవదినోత్సవ, రజతోత్సవ సభ సందర్భంగా టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి వారి సలహాలు, సూచనలు తీసుకొని ఈ ప్లీనరీని విజయవంతం చేయడానికి అందరం చలో వరంగల్ బయలుదేరుటకు కార్యకర్తలు సిద్ధమయ్యారు ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశ అనంతరం చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.

## నేషనల్ గ్లోబల్ అవార్డ్ 2025కు బోధన్ యువకుడు చింతాకుల లోకేష్ గౌడ్ ఎంపిక

**బోధన్ పట్టణం, 18 ఏప్రిల్ సమయం న్యూస్:** బోధన్ పట్టణానికి చెందిన చింతాకుల లోకేష్ గౌడ్ జాతీయ స్థాయిలో గౌరవాన్ని సాధించారు. మార్కెటింగ్ మరియు సోషల్ సర్వీస్ విభాగాల్లో ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా, లోకేష్ గౌడ్‌కు ప్రతిష్టాత్మకమైన నేషనల్ గ్లోబల్ అవార్డ్ 2025 ప్రదానం చేయబడింది. యువతలో స్ఫూర్తిని నూరి, సామాజిక రంగాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందిన లోకేష్, ఈ అవార్డు



ద్వారా బోధన్ పట్టణానికి గౌరవాన్ని తీసుకొచ్చారు. స్థానికంగా యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న ఆయన సేవలు మరింత విస్తరించాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారు.

# చలో... వరంగల్

*** ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ.**

*** లక్షలాదిగా తరలి వెళదాం..**

*** 25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం.**

*** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**



**కొడంగల్ ఏప్రిల్ 18, (సమయం న్యూస్) :** కొడంగల్ నియోజకవర్గంలో దౌల్తాబాద్, బొంరాస్ పేట్, కొడం గల్, దుద్యాల మండలం ఆయా మండల ముఖ్య నాయకులతో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో సభ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారు హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. 27న జరిగే సభ కు కొడంగల్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని కోరారు. ఆయా మండలం కేంద్రం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. భారత రాష్ట్ర సమితి రజితోత్సవ భారీ బహిరంగ సభ ఏప్రిల్ 27 2025 పోస్టర్ని విడుదల చేసిన కొడంగల్ మాజీ శాసనసభ్యులు పట్టణ నరేందర్ రెడ్డి ఈ సమావేశం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు , మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,నాయకులు,తదిరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గం లో ఆయా మండల లో పెళ్లి శుభకార్యాలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కొడంగల్ మాజీ శాసనసభ్యులు కట్నం నరేందర్ రెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ,శుభాకాంక్షలు తెలిపారు.




## వేసవిలో ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చాలన్న బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి

**18 ఏప్రిల్ సమయం న్యూస్ :** ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఉప్పల్ కరెంట్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి గారు విచ్చేసి తన చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది, అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ వేసవికాలంలో తీవ్ర ఎండల కారణంగా ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చాలని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు నిర్వాహకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు ఉమారెడ్డి, కారిపే సంతోష్, మహేందర్ రెడ్డి, సాయి, జగన్, రంగ భాస్కర్, ప్రభాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


# బీజేపీలో మరోసారి బయటపడ్డ అసంతృప్తి...

హైదరాబాద్, ఏప్రిల్ 18: తెలంగాణ బీజేపీలో మరోసారి అసంతృప్తి బయటపడింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై జరుగుతున్న సమావేశానికి ఎమ్మెల్యే రాజాసింగ్ డుమ్మాకొట్టారు. నగరంలోని బీజేపీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే రాజాసింగ్ రాక పోవడంపై పార్టీలో చర్చ జరుగుతోంది. కాగా.. కొద్ది రోజులుగా కిషన్ రెడ్డి, రాజాసింగ్ మధ్య తీవ్ర స్థాయిలో విబేధాలు నడుస్తున్నట్లుగా



పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. బీజేపీ జాతీయ సమైక్యత కోసం పాటుపడుతున్న పార్టీ. అన్ని కులాలకు, వర్గాలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇచ్చే పార్టీ. అటువంటి బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో కేవలం ఒక వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే విధంగా రాజకీయాలు నడుస్తున్నాయని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ప్రతీ ఒక్క వర్గాన్ని, ప్రతీఒక్క నేతను కలుపుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంటుందని, అయితే రాష్ట్ర అధ్యక్ష హోదాలో ఉన్న కిషన్ రెడ్డి కొద్దిమందికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తున్నారని, కొద్ది సంవత్సరాలుగా పార్టీలో సీనియర్లు పేరుకుపోయారని, వారిని తక్షణమే పార్టీ నుంచి బయటకు పంపిస్తే తప్ప బీజేపీ రాష్ట్రంలో మనుగడ లేదు అని కొద్దిరోజులుగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అభ్యర్థిని ఎంపిక చేసే సమయంలో కూడా రాజాసింగ్ తన అభిప్రాయాన్ని రాష్ట్ర నాయకత్వానికి బాహాటంగానే వ్యక్తపరిచారు. ఈ అభ్యర్థిత్వాన్ని ఆమోదించబోమని, బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు అవకాశం ఇవ్వాలని రాజాసింగ్ విమర్శలు గుప్పించారు.


# కుమార్తె పేరు చెప్పిన కేఎల్ రాహుల్..





టీమ్ఇండియా క్రికెటర్ కేఎల్ రాహుల్ పుట్టిన రోజు నేడు. పలువురు క్రికెటర్లు, అభిమానులు అతడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని రాహుల్, నటి అతియా శెట్టి దంపతులు ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. ఇటీవలే తమ జీవితాల్లోకి వచ్చిన తమ గారాలపట్టిని ప్రపంచానికి పరిచయం చేసిన ఈ జంట.. ఆమె పేరును ప్రకటించింది. తమ కుమార్తెకు ఇవారా అని పేరు పెట్టినట్లు చెప్పారు. చిన్నారిని ఎత్తుకున్న ఫొటోను షేర్ చేసిన రాహుల్ దంపతులు.. ''మా బేబీ గర్ల్.. మా ప్రపంచం. ఇవారా భగవంతుడి కానుక'' అని రాసుకొచ్చారు. ప్రస్తుతం నెట్టింట ఈ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది. రాహుల్, అతియాకు అభిమానులు మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. 'ఇవారా' అనేది సంస్కృత మూలాలున్న పేరు. దేవుడిచ్చిన ప్రసాదంగా అభివర్ణిస్తూ.. కవిత్వాల్లో ఎక్కువగా ఈ పేరును ఉపయోగిస్తారు. రాహుల్ సతీమణి అతియా శెట్టి మార్చి 25న పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. ప్రేమికులైన ఈ జంట 2023లో వివాహ బంధంతో ఒక్కటైంది. ప్రస్తుతం ఐపీఎల్‌లో రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. భార్య ప్రసవం నేపథ్యంలోనే ఈ సీజన్‌లో ఢిల్లీ ఆడిన తొలి మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. ఇక, సునీల్‌శెట్టి వారసురాలిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన అతియా.. 'హీరో', 'ముబారకన్', 'మోతీచూర్ ఛక్నాచూర్'లో నటించారు.

# ప్రశాంతంగా ఉండటమే మా కెప్టెన్ బలం



**: ఆర్సీబీ బౌలర్ భువీ**

ఐపీఎల్ 2025 (IPL 2025) సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మంచి ఆటతీరు ప్రదర్శిస్తోంది. రజత్ పటీదార్ నాయకత్వంలో కప్ సాధించడమే లక్ష్యంగా ముందుకుసాగుతోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న ఆర్సీబీ ఇవాళ పంజాబ్ కింగ్స్‌ను ఢీకొట్టనుంది. ఇందులో విజయం సాధించిన టీమ్ అగ్రస్థానంలోకి దూసుకెళ్లే అవకాశం ఉంటుంది. ఇరు జట్లకూ ఇది ఏడో మ్యాచ్. దీంతో లీగ్ స్టేజ్‌లో సగం మ్యాచులు ఆడినట్లు అవుతుంది. ఈక్రమంలో తమ జట్టు సారథి రజత్‌పై సీనియర్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ ప్రశంసల వర్షం కురిపించాడు. ప్రశాంతంగా ముందుకుసాగడమే రజత్ బలంగా మారిందని భువీ వ్యాఖ్యానించాడు. ''కెప్టెన్‌గా రజత్‌కు తిరుగులేదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా స్థిరంగా ఉంటాడు. ఈ ఫార్మాట్‌లో ఇది చాలా అవసరం. కొందరు ఒక మ్యాచ్ ఓడిపోగానే కంగారు పడిపోతుంటారు. కానీ, రజత్ అలా కాదు. మేం రెండు మ్యాచుల్లో పరాజయం చవిచూశాం. మేం గెలిచినా.. ఓడినా ఒకేలా ఉంటాడు. తీసుకొనే విధానం బాగుంటుంది. ప్రశాంతంగా ఉండటం వల్లే మిగతా వారిపై ఒత్తిడి లేకుండా పోతుంది. ప్రతి విషయాన్ని చక్కగా హ్యాండిల్ చేస్తాడు. బ్యాటింగ్ లేదా బౌలింగ్‌లో ఏదైనా మార్పులు చేయాలనుకుంటే ఏమాత్రం సందేహించడు'' అని భువీ వెల్లడించాడు. బ్యాటర్‌గానూ రజత్ 6 మ్యాచుల్లో 186 పరుగులు చేశాడు. సెకండ్ డౌన్‌లో వస్తూ వేగంగా పరుగులు రాబడుతున్నాడు.

**ప్రత్యేకంగా ఏమీ ప్రణాళికలు లేవు..**

''ప్రతి మ్యాచ్ కోసం ఎలా సన్నద్ధమవుతామో అలానే ఈసారి సిద్ధమయ్యాం. పంజాబ్‌తో పోరు తేలికగా ఉండదని తెలుసు. చిన్నస్వామి స్టేడియం బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. అయితే, గతంతో పోలిస్తే పిచ్ కాస్త భిన్నంగా ఉంది. ఎందుకు ఇలా ఉందనే కారణం తెలియదు. తొలుత బ్యాటింగ్ లేదా బౌలింగ్ అనేది పెద్దగా పట్టించుకోం. ఫస్ట్ కొన్ని ఓవర్లు ఆచితూచి ఆడతాం. అప్పుడు పిచ్‌పై అవగాహన వస్తుంది. పరిస్థితులకు తగినట్టుగా వ్యూహాలను మార్చుకుంటూ ఉంటాం'' అని భువనేశ్వర్

## సినిమా

# అది చాలా కష్టం



నితిన్ 'లై' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ మేఘా ఆకాష్. ఆ తర్వాత చల్ మోహన్ రంగ, రాజ రాజ చోర, డియర్ మేఘా వంటి తెలుగు చిత్రాల్లో నటించినప్పటికీ అంతగా మెప్పించలేకపోయింది. తెలుగుతోపాటు తమిళంలో పెట్టా, ఎన్నై నోక్కి పాయుమ్ తోట, హిందీలో సాటిలైట్ శంకర్ మూవీల్లోనూ అలరించింది. ఇటీవల 'వికటకవి' వెబ్ సిరీస్‌తో డిజిటల్ రంగంలోకి అడుగుపెట్టింది. బట్ అందం, అభినయంతో ఆకట్టుకున్న ఈవయ్యారికి.. సరైన బ్రేక్ మాత్రం రాలేదు. కొన్నాళ్ల క్రితమే తన ప్రియుడిని పెళ్లి చేసుకుని వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన మేఘా.. ప్రస్తుతం ఓటీటీల్లో సినిమాలు, వెబ్ సిరీస్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. అటు పర్సనల్ లైఫ్.. ఇటు సినీ జీవితాన్ని లీడ్ చేస్తూ బిజీగా ఉంటుంది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫొటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా మేఘా అబుదాదిలో ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో దిగిన పిక్స్‌లను ఫ్యాన్స్ తో పంచుకుంది. ఈఫొటోలకు 'ఎడారి మ్యాజిక్‌ని వర్ణించడం చాలా కష్టం' అంటూ క్యాప్షన్‌ఇచ్చింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ క్రేజీ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

# సౌత్‌లో నాకు గుడి కట్టండి




'సింగ్ సాబ్ ది గ్రేట్' సినిమాతో బాలీవుడ్‌కు పరిచయమైన నటి ఊర్వశి రౌతేలా. ఇటీవల 'డాకు మహారాజ్'తో అలరించింది. తెలుగులో 'వాల్తేరు వీరయ్య', 'ఏజెంట్', 'బ్రో', 'స్కంద', జాట్ తదితర చిత్రాల్లోనూ స్పెషల్ సాంగ్స్ చేసి మెస్మరైజ్‌చేసింది. సోషల్‌మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ ఫ్యాషన్, ట్రెండీ డ్రెస్సుల్లో దిగిన ఫొటోలను షేర్‌చేస్తూ ఉంటుంది. తాజాగా ఊర్వశి ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. 'ఉత్తరాఖండ్‌లో నా పేరుతో టెంపుల్ ఉంది. మీరు బద్రీనాథ్ కి వెళ్లినప్పుడు, సరిగ్గా దాని పక్కనే అది మీకు కనిపిస్తుంది. ప్రజలు ఆ గుడిలో ప్రార్థనలు చేస్తారు. ఢిల్లీ యూనివర్సిటీనూ నా ఫొటోకు పూలమాలలు వేసి నన్ను 'దండమమాయి' అని పిలుస్తారు. నేను ఈ విషయం తెలిసి ఆశ్చర్యపోయాను. గత ఒకటిన్నర సంవత్సరాల వ్యవధిలో టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవితో పాటు పవన్ కల్యాణ్, బాలకృష్ణలతో కలిసి నటించాను. అక్కడ కూడా నాకు ఎంతోమంది ఫ్యాన్స్ ఉన్నారు. వారికి దక్షిణాదిలో గుళ్లు ఉన్నట్లే.. నా అభిమానుల కోసం కూడా సౌత్‌లో గుడి నిర్మించాలని ఆశిస్తున్న. ఇదే నా కోరిక' అంటూ ఊర్వశి చెప్పుకొచ్చింది. దీనిపై నెటిజన్‌లు 'ఆమె పూర్తిగా భ్రమలో మునిగిపోయింది' అని సరదాగా కామెంట్స్ పెడుతున్నారు.


# SOCIAL LOOK



చీర ధరించి మురిసిపోయింది సంయుక్త. సంబంధిత స్టిల్ షేర్ చేస్తూ 'శారీ మోడ్' అని క్యాప్షన్ పెట్టింది.



కాఫీ కప్పు పట్టుకుని పోజిచ్చింది నభా నటేశ్



'కేసరి చాప్టర్ 2' ప్రమోషన్స్‌లో దిగిన ఫొటో పంచుకుంది అనన్యా పాండే.

## సుకుమార్ రిలీజ్ చేసిన 'దూరదర్శని' మూవీ సాంగ్.. 'ఓరోరి' విన్నారా!

సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శని'. కలిపింది ఇద్దరినీ అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. పీరియాడికల్ ప్రేమకథతో రూపొందిన ఈ సినిమాలోని 'ఓరోరి మొండివాడా' పాట లిరికల్ వీడియోను దర్శకుడు సుకుమార్ విడుదల చేశారు. సురేశ్ బనిసెట్టి సాహిత్యం అందించిన ఈ గీతాన్ని సింధూజ శ్రీనివాసన్ ఆలపించారు. ఆనంద్ గుర్రాన స్వరాలు సమకూర్చారు. ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD.
PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.